నేటి కందం- నేటికి అందం

సామాన్యుల భావములకు
ప్రాముఖ్యత నొసగు చుండ-పలు విజయములన్
రాముడు వర్షించు-మిజో
రామును పాలించుచున్న లాల్ ధూమాపై !!

(8-12-23 మిజోరామ్ ముఖ్యమంత్రిగా లాల్ ధూమా ప్రమాణం చేసిన రోజు)

-రాధశ్రీ



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

పంటకు మద్దతు ధర
పార్లమెంటులో చట్టం
అవ్వాలని రైతులంతా
ఆందోళనపథ ఘట్టం
పోలీసుల లాఠీ తూట
పవర్ తోని అణచివేత
సమస్యను పరిష్కరించే
సర్కారెలా సాచివేత


-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ ఆదివారం 8-12-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:98 పేజీలు:6 వెల: రూ.1/-


# గ్రామీణ మహిళకు నిలువెత్తు రూపం తెలంగాణ తల్లి విగ్రహం

## ఘనంగా జరగనున్న ప్రజాపాలన-ప్రజా విజవిజయోత్సవాలు




హైదరాబాద్, డిసెంబర్ 7: ప్రజాపాలన-ప్రజా విజవిజయోత్సవాల ముగింపు వేడుకలను డిసెంబర్ 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వేడుకలలో ప్రజలు కూడా పాలు పంచుకుని సంబరాలు జరుపుకునే విధంగా కార్యక్రమాల రూపకల్పన చేశారు. ట్యాంక్ బండ్, నెక్లెస్‌రోడ్, హెచ్‌ఎండిఏ గ్రౌండ్స్ వేదికగా పలు సంగీత, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ప్రముఖ సంగీత కళాకారులు వందేమాతరం శ్రీనివాస్, రాహుల్ సిప్లీగంజ్, తమన్‌ల సంగీత కచేరీలు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. సందర్శకుల కోసం సాంస్కృతిక, ఫుడ్, హస్తకళల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మార్గ్ వద్ద బాణాసంచా ప్రదర్శన, ట్యాంక్‌బండ్ వద్ద డ్రోన్ షో, భారత యువ దళంచే ఎయిర్ షో ఆహుతులను ఆకట్టుకోనున్నాయి. పూర్తి కార్యక్రమాల వివరాలు తేదీల వారీగా ఈ క్రింది విధంగా ఉన్నాయి.

♦ 07.12.2024న

1.సాంస్కృతిక కార్యక్రమాలు- మూడు వేదికలు (సా॥5-9గం॥) నెక్లెస్‌రోడ్

2. సంగీత కచేరీ- శ్రీ వందేమాతరం శ్రీనివాస్ (సా॥ 7-8.30) హెచ్‌ఎండిఏ గ్రౌండ్స్, ఐమాక్స్

3. ఫుడ్ స్టాల్స్, హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్, కల్చరల్ స్టాల్స్ (ఉదయం-రాత్రి వరకు)

నగరంలో వీధి దీపాల( జిహెచ్‌ఎంసి) అలంకరణ- రాత్రి సమయం

♦ 08.12.2024న

1. భారత వాయు దళంచే ఎయిర్ షో, ట్యాంక్ బండ్ వద్ద.

2. సంగీత కచేరీ-శ్రీ రాహుల్ సిప్లిగంజ్ (రాత్రి 7-8.30గం॥ వరకు )- హెచ్‌ఎండిఏ గ్రౌండ్స్, ఐమాక్స్

3. సాంస్కృతిక కార్యక్రమాలు (సా॥ 5-9 గం॥ వరకు ) 3 వేదికలు-నెక్లెస్ రోడ్

4. ఫుడ్ స్టాల్స్, హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్, కల్చరల్ స్టాల్స్ (ఉదయం-రాత్రి వరకు)

5. నగరంలో వీధి దీపాల (జిహెచ్‌ఎంసి ప్రాంతం) అలంకరణ - రాత్రి సమయం.

♦ 9.12.2024న

1. తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ (సా॥ 5గం॥లకు) -సచివాలయంలో

2. బహిరంగ సభ-గౌరవ ముఖ్యమంత్రి (సా॥ 5 గం॥ల నుండి 5.45 వరకు) సచివాలయంలో.

3. డ్రోన్ షో (సా॥ 5.45 గం॥ల నుండి 6 గం॥ల వరకు)

4. బాణసంచా (సా॥6.05 గం॥ల నుండి 6.20 గం॥ల వరకు)

5. గౌరవ ముఖ్యమంత్రి- కల్చరల్ వేదికకు చేరుకుంటారు (సా॥6.10 గం॥లకు)

6. సంగీత కచేరీ-శ్రీ ఎస్ తమన్ (సా॥ 7 గం॥ల నుండి 8.30 గం॥ల వరకు)- హెచ్‌ఎండిఏ గ్రౌండ్స్, ఐమాక్స్

7.సాంస్కృతిక కార్యక్రమాలు- (సా॥ 5 గం॥ల నుండి 9 గం॥ల వరకు).

8. ఫుడ్ స్టాల్స్, హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్, కల్చరల్ స్టాల్స్ (ఉదయం-రాత్రి వరకు)

9. నగరంలో వీధి దీపాలు (జిహెచ్‌ఎంసి ప్రాంతం) అలంకరణ- రాత్రి సమయం.

♦ **7వ తేదీన స్టేజ్-1** రాజీవ్‌గాంధీ విగ్రహం ఎదురుగా సాంస్కృతిక కార్యక్రమాలు: సా॥ 5గం॥ల నుండి 6 గం॥7ల వరకు -ఆర్కెస్ట్రా-పాటలు రామమూర్తి & టీం వారు, 6 గం॥ల నుండి 5.45 వరకు పేరిణి నాట్యం- కె. సంతోష్ & టీం, ఎస్.టి. గవర్నమెంట్, కాలేజీ ఆఫ్ మ్యూజిక్ మరియు డేన్, హైదరాబాద్‌వారు. 6.45 నుండి 7.30 వరకు కథక్, రవీంద్రరాజు & టీం వారు, 7.30 నుండి 8.00 గం॥ల వరకు కూచిపూడి ఇందిరా పరశరాం & టీంవారు, 8.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు భక్త ప్రహ్లాద, సురభి నాటకం, జచంద్ర వర్మ & టీంవారు నిర్వహిస్తారు.

♦ **8వ తేదీన** సా॥ 5.00 గం॥ల నుండి 6.గం॥ల వరకు టిఎస్‌స్ ఆర్టిస్ట్ వారి పాటలు -వద్దే శంకర్, 6.00 గం॥ల నుండి 6.45 వరకు బోనాల కోలాటం జి. నీలా & టీం, 6.45గం॥ల నుండి 7.12 గం॥ లవరకు మోహిని అట్టం మైథిలి అనూప్ & టీంవారు, 7.15గం॥ల నుండి 8.00 గం॥ లవరకు భరతనాట్యం -పి. ప్రమోద్ రెడ్డి బృందం, 8.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు థీయేటర్ స్కిట్-బిర్రు కిరణ్ బృందం వారు నిర్వహిస్తారు.

♦ **9వ తేదీన** సా॥ 5.00 గం॥ల నుండి 6.00 వరకు టీఎస్ఎస్ ఆర్టిస్ట్ వారిచే పాటలు -వద్దే శంకర్, 6.00గం॥ల నుండి 7.00 వరకు ఒడిస్సిలో సూదీప్తా వండ & బృందంవారు, 7.00 గం॥ల నుండి 7.45 వరకు ఫూసన్-అర్జా వర్షిణి & బృందంవారు, 7.45 గం॥ల నుండి 8.30 వరకు మేజిక్ -జనార్థన్ కేశమోని, ఒగ్గు డోలు విన్యాసం- ఎం. అశోక్ & బృందంవారు

♦ **7వ తేదీ స్టేజ్-2** (ఎన్‌టిఆర్ గార్డెన్ ఎదురుగా) సా॥5 నుండి 6 గం॥ల వరకు త్యాగరాజ కీర్తనలు- దువ్వూరి పద్మ ప్రియ & టీం, సా॥ 6గం॥ల నుండి 6.45 గం॥ల వరకు పేరిణి నాట్యం- డి. రాజ్‌కుమార్ & టీం, సా॥ 6.45-7.30 గం॥ల వరకు కూచిపూడి- వసుమూర్తి వరకల & టీం, 7.30 గం॥ల నుండి 8.00గం॥ల వరకు స్కిట్-ప్రభాకర్ & టీంవారు, 8.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు ఖవ్వాలి & సుఫి సంగీత్- జాకీర్ హుస్సేన్ తాజ్ & టీం వారు నిర్వహిస్తారు.

♦ **8వ తేదీన** సా॥ 5.00 నుండి 6 గం॥ల వరకు టీఎస్ఎస్ ఆర్టిస్ట్ పాటలు-జాతోత్ బాలు, 6.00గం॥ల నుండి 6.45 గంటల వరకు ఒడిసి- అర్పిత & టీం, 6.45-7.15 వరకు కూచిపూడి నాట్యం-జి. రవికుమార్ & టీం, 7.45 నుండి 8.15 వరకు వెంట్రిలోకోసం & మిమిక్రీ- లక్కారపు రమేష్, 8.15 నుండి 9.00గం॥ల వరకు చిందు యక్షగానం-పి. క్రిష్ణ & టీం నిజామాబాద్‌వారు నిర్వహిస్తారు.

♦ **9వ తేదీన** సా॥ 5.00 గం॥ల నుండి 6.00 గం॥ల వరకు టీఎస్ఎస్ ఆర్టిస్ట్ వారి పాటలు- జాతోత్ బాలు, 6.00 నుండి 6.45 వరకు కూచిపూడి-కోకా విజయలక్ష్మి & టీం, 6.45-7.30 గం॥ ల వరకు శ్రీదేవి & టీం, 7.30-8.45 వరకు మేజిక్ & మిమిక్రీ-సిరిపురం శ్రీనివాస్ & టీం, 8.45-9.00 గం॥ల వరకు కథక్- చంద్ర తాపసహా & టీంవారు నిర్వహిస్తారు.

♦ **7వ తేదీ స్టేజ్-3** ఫుట్ ఓవర్ బ్రిడ్స్ దగ్గర సా॥ 5.00 గం॥ల నుండి 6.00 గం॥ల వరకు ఫోక్ సాంగ్స్ & డ్యాన్స్-వి. శ్రీనివాస్ గౌడ్ & టీం, 6.00-6.45 వరకు కూచిపూడి-నదియ & టీం, 6.45-7.30 వరకు భరతనాట్యం-సమతారావు & టీం, 7.30-8.15 వరకు ఫూసన్- నేహాసింగ్ & టీం, 8.15-9.00వరకు వెంట్రిలాకిజం ప్రతీక్, మిమిక్రీ రమేశ్ బంజారా నిర్వహిస్తారు.

♦ **8వ తేదీన** సా॥ 5.00గం॥ల నుండి 6.00 గ॥ల వరకు టీఎస్ఎస్ ఆర్టిస్ట్ వారి పాటలు- మైకా రాజు, 6.00-7.00వరకు పేరిణి-సందీప్-టీం, 7.00-7.45 వరకు కూచిపూడి నృతం-ప్రియాంకా బర్దె & టీం, 7.45-8.15 వరకు మేజిక్ & మిమిక్రీ, 8.15-9.00 వరకు చిందు యక్షగానం-చిందు శ్రీనివాస్ & టీంవారు నిర్వహిస్తారు.

♦ **9వ తేదీన** సా॥ 5.00గం॥ల నుండి 6.00 గం॥ల వరకు టీఎస్ఎస్ ఆర్టిస్ట్‌వారి పాటలు- మైకా రాజు, 6.00-6.45 వరకు కూచిపూడి ఫూసన్-బిందు అభినయ్ & టీం, 6.45-7.30వరకు పేరిణి-సిహెచ్ పవన్ కుమార్ & టీం, 7.30-8.15 వరకు ఒగ్గు కథ-గాజర్ల దేవరాజు, 8.15-9.00 వరకు ఖవ్వాలి & సుఫి సంగీత్-పర్వేజ్ హుస్సేన్ నిజామి , ఖవ్వాల్ నిర్వహిస్తారు.


















# అష్ట ఉత్తమ జీవన సూత్రాలు - గౌతమ బుద్ధుడి బోధనలు

### (08 డిసెంబర్ "బోధి దినోత్సవం" సందర్భంగా)

భౌద్ధ మతస్థులు ప్రతి ఏట నిర్వహించుకునే ప్రధాన ఉత్సవాల్లో "బోధి దినోత్సవం" కూడా ఒకటిగా పరిగణించబడుతున్నది. 08 డిసెంబర్ పుణ్య గడియల్లో గౌతమ బుద్ధుడు లేదా యువరాజు సిద్ధార్థ్ గౌతముడు జ్ఞానోదయం అయిన శుభ వేళలుగా బోధి దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహిస్తారు. సిద్ధార్థుడు జ్ఞానోదయం పొంది గౌతమ బుద్ధుడిగా మారిన రోజుగా ఈ దినోత్సవానికి గుర్తింపు ఉంది. యువ రాజు సిద్ధార్థుడు ప్రజల నిజ జీవితాల్లో ఎదురవుతున్న కష్టాలు, దుఃఖాలు, పీడలు, అనారోగ్యాలు, బాధలు, కడు పేదరికం, మరణాలను చూసి చలించి జీవిత పరమార్థాన్ని తెలుసుకోవడానికి రాజ్య కాంక్షను వదిలి భారత్‌లోని బుద్ధ గయా ప్రాంతంలో బోధి వృక్షం నీడన తపస్సు చేయడం, జ్ఞానోదయం పొందడం జరిగింది. మానవ జీవితంలోని బాధలకు సమాధానంగా 'నిర్వాణ' స్థితికి చేరటం, బుద్ధుడి "అష్ట ఉత్తమ జీవన సూత్రాలు(నోబుల్ యైత్‌ఫోల్డ్ పాథ్)"ను సూచించడంతో ప్రజలు బాధలకు దూరంగా మానసిక ప్రశాంతతతోఎదుగుతూ సంతోషమయ జీవితాలను గడపాలని బోధించారు.

## బోధి దినోత్సవ సంబరాలు:

బోధి దినం ప్రారంభం 2,500 ఏండ్ల క్రితం ప్రారంభమైందని చరిత్ర పేర్కొంటున్నది. బోధి దినోత్సవం రోజున ఆత్మ విమర్శ చేసుకోవడం, ధ్యానం చేయడం, నూతన తీర్మాణాలను చేసుకోవడం, బుద్ధుడి బోధనలను మననం చేసుకోవడం, వాటిని తూచా తప్పకుండా పాటించడానికి సంకల్పం తీసుకోవడం లాంటి సత్కార్యాలు చేపడతారు. వివేకం, కరుణ, భౌతిక సుఖాల పట్ల నిరాసక్తత లాంటివి మనిషి సుఖ జీవనానికి సోపానాలుగా ఉపకరిస్తాయని నమ్ముతారు. ఆధ్యాత్మిక ఆచారాలను పాటించిన మానవ జీవితాల్లో సానుకూల శక్తి ఉద్భవించి జ్ఞానోదయ స్థితికి చేరుతారని, మరో దుఃఖమయ జీవితం లేకుండా మోక్షం సిద్ధిస్తుందని బుద్ధుడు బోధించాడు.

## గౌతమ బుద్ధుడు బోధించిన ఎనిమిది సన్మార్గాలు:

గౌతమ బుద్ధుడి బోధనల్లో ఎనిమిది జీవన మార్గాలు సూచించడం జరిగింది. సన్మార్గ దర్శనం/ఆలోచనలు(రైట్ వ్యూవ్), సరైన తీర్మాణాలు తీసుకోవడం(రైట్ రెజొల్యూషన్స్), సుభాషణ గుణం(రైట్ స్పీచ్), సత్కార్యాలను చేయడం(రైట్ ఆక్షన్), సక్రమ మార్గంలో జీవనోపాధులు పొందడం(రైట్ లైవ్‌లీవుడ్), సరైన కృషి చేయడం(రైట్ ఎఫర్ట్), మానసిక ఆలోచనలు చక్కగా ఉండడం(రైట్ మైండ్‌ఫుల్‌నెస్), చక్కటి ఏకాగ్రతను పొందడం(రైట్ కాన్‌సెంట్రేషన్) అనే ఎనిమిది జీవన సూత్రాలను గౌతమ బుద్ధుడు బోధించడం జరిగింది.

అందరు ఆనందంగా, ఆరోగ్యంగా, పవిత్ర భావనలతో బాధలకు దూరంగా జీవించాలని బుద్ధుడు ఆకాంక్షించాడు. మనిషి కర్మకు కారణం మనస్సు మాత్రమే. మనం ఏ విధంగా ఆలోచిస్తే, ఆచరణలో పెడితే, అదే తప్పక జరుగుతుంది. ఆనందానికి మార్గం లేదు. ఆనందంగా ఉండడమే ఓ ఉత్తమ మార్గం అని గౌతముడు బోధించాడు. పంచడంతో ఆనందం తరిగి పోదని గుర్తుంచుకోవాలి. ఒక కొవ్వొత్తి వేల కొవ్వొత్తులను వెలిగించినట్లు ఒక మహోన్నతుడు వేల మందికి జీవనానంద రహస్యాలను బోధించగలడు.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# పరీక్షల పట్ల భయాందోళనలు ఫలితాలను తారుమారు చేస్తాయి

– లయన్ కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 7:వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న




కొద్ది విద్యార్థినీవిద్యార్థుల్లో భయం మబ్బులు కమ్ముకొని, మన శక్తియుక్తులను, ఏకాగ్రతను మింగేస్తుందని, ఆందోళన మరింత పెరిగితే ఫలితాలు నిరాశాజనకంగా ఉండవచ్చని విశ్రాంత ప్రిన్సిపల్, కవి, రచయిత, కాలమిస్టు, వ్యక్తిత్వ వికాస నిపుణులు లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు కరీంనగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన "పరీక్షలు – భయాందోళనలు" అనే అంశం గూర్చి ప్రధాన వక్తగా మాట్లాడుతూ పరీక్షల్లో సత్ఫలితాలు సాధించాలనే పాజిటివ్ ఒత్తిడి ఉండాలని, ఎవరితో పోల్చుకోవద్దని, నీకు నువ్వే పోటీ కావాలని, గత ఫలితాల కంటే నేటి ఫలితాలు మెరుగ్గా ఉండాలని సూచించారు. పరీక్షల్లో పూర్తిగా సెలబస్ చదివి సిద్ధంగా ఉండనపుడు మాత్రమే నెగెటివ్ ఒత్తిడి పెరిగి ఏకాగ్రత ఆవహిస్తుందని తెలిపారు. సమయ సద్వినియోగం, ప్రణాళికాబద్ధంగా చదవడం, మధ్య మధ్యలో కొద్ది నిమిషాలు రిలాక్స్ కావడం, పోషకాహారం తీసుకోవడం, అవసరం మేరకు 7 గంటలు నిద్ర పోవడం, ధ్యాన ప్రాణాయాలు చేయడం, కొద్ది సేపు ఇష్టమై సంగీతం వినడం, ఆత్మ విశ్వాసాన్ని కలిగి ఉండడం, ఇష్టమైన వ్యక్తులతో కొంత సేపు మాట్లాడడం లాంటివి మనలో పెరుగుతున్న ఒత్తిడిని తగ్గిస్తాయని తెలిపారు. లయన్ మహిళాసాధికారత జిల్లా చైర్ పర్సన్ లయన్ రాగి వందన నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నిర్మల అధ్యక్షతన జరిగిన అవగాహన సమావేశంలో కళాశాల అధ్యాపకులు, కాళేశ్వరీ లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ కంది జ్యోతి, బొడ్ల రజని, లయన్ సరిత, లియో జిల్లా కొఆర్డినేటర్ లయన్ కె నవీన్, లియో క్లబ్ సభ్యులతో పాటు 300 మంది బాలికలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డా బుర్ర మధుసూదన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్‌ను రాగి వందన తదితరులు ఘనంగా సత్కరించారు.

# దేశవ్యాప్తంగా 85 కేంద్రీయ విద్యాలయాలు.. కేంద్ర కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 7:దేశవ్యాప్తంగా కొత్తగా 85 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాంతోపాటు 28 నవోదయ విద్యాలయాలను ప్రారంభించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఏపీలో 8 కేంద్రీయ విద్యాలయాలు, తెలంగాణలో 7 నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

### ఏపీకి 8 కేంద్రీయ విద్యాలయాలను..

అనకాపల్లి, చిత్తూరు జిల్లా వలసపల్లె, సత్యసాయి జిల్లా పాలసముద్రం, గుంటూరు జిల్లా తాళ్లపల్లె, పల్నాడు జిల్లా రొంపిచెర్ల, కృష్ణా జిల్లా నందిగామ, ఏలూరు జిల్లా నూజివీడు, నంద్యాల జిల్లా డోన్‌లో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు.

### తెలంగాణకు 7 నవోదయ విద్యాలయాలు..

తెలంగాణలో జగిత్యాల, నిజామాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సూర్యాపేటలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు.

# భారత నావికాదళంలోకి 'ఐఎన్‌ఎస్ తుషిల్' ప్రవేశానికి సంబంధించి సన్నాహక విశేషాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6:బహుళ ప్రయోజనాల స్టెల్త్ గైడెడ్ క్షిపణి వాహకనౌక 'ఐఎన్‌ఎస్ తుషిల్' ను తన అమ్ములపొదిలో చేర్చుకునేందుకు భారత నావికాదళం సంసిద్ధమవుతోంది. రష్యా కలినిన్ గ్రాడ్ లో డిసెంబర్ 9న జరిగే కార్యక్రమానికి దేశ రక్షణశాఖ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. రష్యా, భారత ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొనే ఈ కార్యక్రమానికి శ్రీ రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షత వహిస్తారు.

'ప్రాజెక్ట్ 1135.6'లో భాగమైన ఐఎన్ఎస్ తుషిల్, క్రివాక్–3 యుద్ధనౌకల్లో అత్యాధునిక రకం నౌక. ప్రాజెక్ట్ 1135.6లో భాగమైన మూడు 'తల్వార్' రకం నౌకలు (ఇవి రష్యా దేశం సెంట్ పీటర్స్ బర్గ్ లోని బాల్టిస్కీ ఓడరేవులో నిర్మించారు), మూడు 'టేగ్' రకం నౌకలు (ఇవి రష్యా దేశం కలినిన్ గ్రాడ్ లోని యాంతార్ ఓడరేవులో నిర్మించారు), ఇప్పటికే క్రియాశీలంగా ఉంటూ సేవలందిస్తున్నాయి. ఇక ఏడో యుద్ధనౌక అయిన ఐఎన్‌ఎస్ తుషిల్, రష్యా దేశపు రక్షణ సామగ్రి విక్రయ సంస్థ 'జేఎస్సీ రోసోబోరాన్‌ఎక్స్పోర్ట్', భారత నావికాదళం, భారత ప్రభుత్వాల మధ్య 2016 అక్టోబర్ లో కుదిరిన ఒప్పందంలో భాగంగా నిర్మించే రెండు 'అత్యాధునిక అదనపు' యుద్ధనౌకల్లో మొదటిది. తాజా యుద్ధనౌక నిర్మాణాన్ని కలినిన్ గ్రాడ్ లోని భారత నిపుణుల 'వార్ షిప్ ఓవర్ సీయింగ్' బృందం పర్యవేక్షించింది. పర్యవేక్షణ కార్యక్రమానికి మాస్కోలోని భారత రాయబార కార్యాలయం నేతృత్వం వహించింది.

వివిధ రష్యా–భారత్ పరిశ్రమలకు (ఓఈఎంలు) చెందిన వందలాది కార్మికుల అలుపెరుగని కృషి వల్ల ఐఎన్‌ఎస్ తుషిల్ నిర్మాణం సాకారమయ్యింది. ఈ సంవత్సరం జనవరితో మొదలై... తుషిల్ యుద్ధనౌక ఫ్యాక్టరీ సీ ట్రయల్స్, స్టేట్ కమిటీ ట్రయల్స్, చివరగా భారత నిపుణుల బృందం నిర్వహించిన డెలివరీ యాక్సెప్టెన్స్ ట్రయల్స్ పేరిట దశలవారీగా అనేక పరీక్షలను ఎదుర్కొంది. ఈ పరీక్షల్లో... యుద్ధనౌకలో బిగించిన రష్యన్ పరికరాల సమగ్ర పరిశీలన, కాల్పుల సామర్థ్య పరీక్షలు భాగమయ్యాయి. పరీక్షణ కాలంలో యుద్ధనౌక 30 నాట్‌ల చురుకైన వేగాన్ని నమోదు చేసింది. అనేక కఠినతర పరీక్షల్లో తన సామర్థ్యాన్ని రుజువు చేసుకున్న ఐఎన్‌ఎస్ తుషిల్, యుద్ధానికి సర్వసన్నద్ధ స్థితిలో భారత నావికాదళంలో చేరనుంది.

'రక్షణ కవచం' అన్న అర్థం కల 'తుషిల్' యుద్ధనౌకపై 'అభేద్య కవచ్' అని చాటే చిత్రాన్ని అమర్చారు. 'నిర్భయ్, అభేద్య ఔర్ బల్ శీల్' (వెరపులేని, అజేయమైన, నిశ్చలమైన) అనేవి తన లక్షణాలని సగర్వంగా ప్రకటించుకునే తుషిల్ యుద్ధనౌక, దేశ తీరప్రాంత పరిరక్షణలో, నౌకా వాణిజ్య పరిరక్షణలో తన వంతు పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉంది.

125 మీటర్ల వైశాల్యం, 3900 టన్నుల బరువు గల తుషిల్ యుద్ధనౌక, రష్యా భారత దేశాల అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని యుద్ధనౌకాల నిర్మాణానికి ఉత్తమ ఉదాహరణగా నిలుస్తోంది. సరికొత్త డిజైన్ తో రూపొందిన ఈ నౌక మెరుగైన రహస్య వ్యవస్థలని, స్థిరత్వాన్ని కలిగి ఉంది. భారత నౌకాదళ నిపుణులు, 'సెవర్ నాయ్ డిజైన్ బ్యూరో'ల పరస్పర సహకారం ద్వారా నౌకలో దేశీయ ఉపకరణాలు 26 శాతం, మేడిన్ ఇండియా వ్యవస్థలు దాదాపు రెట్టింపై 33 శాతానికి చేరుకున్నాయి. బ్రహ్మోస్ ఏరో స్పేస్, భారత్ ఎలక్ట్రానిక్స్, కెల్ట్రాన్, నోవా ఇంటిగ్రేటెడ్ సిస్టమ్స్, ఎల్కోమ్ మెరైన్, జాన్సన్ కంట్రోల్స్, వంటి అనేక భారతీయ సంస్థలు తుషిల్ యుద్ధనౌక నిర్మాణంలో పాలుపంచుకున్నాయి.

భారత నావికా దళ వెస్టర్న్ కమాండ్, వెస్టర్న్ ఫ్లీట్ కి చెందిన 'స్వోర్డ్ ఆర్మ్' విభాగంలోకి ప్రవేశించే ఐఎన్ఎస్ తుషిల్ యుద్ధనౌక, ప్రపంచంలోని అత్యాధునిక యుద్ధనౌకల సరసన చేరనుంది. పెరుగుతున్న మన నౌకాదళ సామర్థ్యానికి ఉత్తమ ఉదాహరణగా నిలిచే తుషిల్, బలోపేతం అవుతున్న భారత్–రష్యా దృఢమైన బంధానికి కూడా ప్రతీకగా నిలుస్తుంది.

# అప్పుడు కర్మభూమిలో, ఇప్పుడు జన్మభూమిలో సేవ.. సుజనా చౌదరి



అమరావతి, డిసెంబర్ 6: అప్పుడు కర్మభూమిలో సేవ చేసే అవకాశం లభిస్తే, ఇప్పుడు జన్మభూమిలో సేవ చేసుకునే అదృష్టం దక్కిందని పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు మాజీ కేంద్రమంత్రి యలమంచిలి సత్యనారాయణ(సుజనా)చౌదరి తెలిపారు. ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఎప్పుడైనా ఎక్కడైనా సేవా కార్యక్రమాలు చేయడంలో సుజనా ఫౌండేషన్ ముందు ఉంటుందని తెలిపారు. సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గంలో మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

విజయవాడలోని విద్యాధారపురంలో ఉన్న ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రతిరోజు అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోనే తొలి సారిగా కళాశాల విద్యార్థులకు బోజన పథకం ప్రవేశ పెట్టిన సుజనా చౌదరి శనివారం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సుజనా ఫౌండేషన్ ద్వారా సొంత నిధులతో విద్యాన్నపూర్ణ పేరిట భోజన పథకం అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాట్లు తెలిపారు. ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎన్నికల సమయంలో సమస్యలు గుర్తించినట్లు చెప్పినా ఆయన గతంలో కాలేజీలో పిట్టగోడలు ఉండేవని, విద్యార్థులు పడిపోతారేమోనని భయం తనకు వేసిందన్నారు. వెంటనే సుజనా ఫౌండేషన్ ద్వారా పిట్టగోడలు నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు.

అలాగే భోజన పథకం సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇస్కాన్ సహకారంతో అందించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రస్తుతం గాంధీజీ మున్సిపల్ స్కూల్ లో సాయంత్రం విద్యార్థులకు సొంత నిధులతో స్నాక్స్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పాఠశాలలో, కళాశాలల్లో పేద విద్యార్థులు ఎక్కువుగా చదువుకుంటారని, వారికి అవసరమైన సహాయ సహకారాలు తాను ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. గతంలో కర్మభూమిలో పనిచేసినట్లు చెప్పిన ఆయన ఇపుడు జన్మభూమిలో సేవ చేసుకునే అదృష్టం దక్కిందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో అన్ని సమస్యలు పరిష్కరినుంచి బెస్ట్ గా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. దుర్గగుడి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్న ఆయన ప్రణాళిక బద్ధంగా ఆలయాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. పేరెంట్ అండ్ టీచర్ కార్యక్రమానికి మంచి స్పందన వస్తోందని, ప్రజలకు మేలు చేయడం,సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.

# ఎంవీఏకు షాక్.. కూటమి నుంచి వైదొలగిన సమాజ్‌వాదీ పార్టీ



ముంబై, డిసెంబర్ 7: మహారాష్ట్రలో ప్రతిపక్షమైన మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమికి సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) షాక్ ఇచ్చింది. ఆ కూటమి నుంచి వైదొలగాలని నిర్ణయించింది. ఎస్పీ ఎమ్మెల్యే అబూ అజ్మీ శనివారం ఈ విషయాన్ని ప్రకటించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో శివసేన (యూబీటీ) ఓడిన తర్వాత 'హిందుత్వ ఎజెండా'ను అవలంబించిందని ఆయన ఆరోపించారు.

కాగా, సీట్ షేరింగ్ సమయంలో, ఆ తర్వాత ప్రచారంలో కూడా ఎంవీఏలో సమన్వయం లేదని మహారాష్ట్ర ఎస్పీ అధ్యక్షుడైన అబూ అజ్మీ విమర్శించారు. 'అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి తర్వాత, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే అంతర్గత సమావేశంలో హిందుత్వ ఎజెండాను దూకుడుగా కొనసాగించాలని తన నాయకులు, పార్టీ కార్యకర్తలకు చెప్పారు. డిసెంబర్ 6న బాబ్రీ మసీదు కూల్చివేతకు అనుకూలంగా ఆ పార్టీ సోషల్ మీడియాలో సందేశాన్ని పోస్ట్ చేసింది. దీన్ని మేం సహించబోం. కాబట్టి ఎంవీఏతో కొనసాగకూడదని నిర్ణయించుకున్నాం' అని అన్నారు.

మరోవైపు మహారాష్ట్ర అసెంబ్లీలో సమాజ్‌వాదీ పార్టీకి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. శనివారం అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఎంవీఏ బహిష్కరించింది. అయితే ఎస్పీ ఎమ్మెల్యేలు అబూ అసిమ్ అజ్మీ, రైస్ షేక్ ఈ పిలుపును ధిక్కరించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేశారు.

# ఉత్తరప్రదేశ్ కన్నౌజ్ బస్సు దుర్ఘటనలో ప్రాణనష్టం జరగడం పట్ల సంతాపం తెలియజేసిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 7:ఉత్తరప్రదేశ్ కన్నౌజ్ లో నేడు జరిగిన బస్సు దుర్ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చనిపోయినవారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయాలపాలైన వారికి రూ. 50,000 చొప్పున ప్రధానమంత్రి జాతీయ సహాయనిధి నుండి తక్షణ సహాయం అందించనున్నట్లు ప్రకటించారు.

సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో ప్రధాని ఈ విధంగా పేర్కొన్నారు:

"ఉత్తరప్రదేశ్ కన్నౌజ్ లో జరిగిన బస్సు దుర్ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం నన్ను కలిచివేసింది. ప్రాణాలు కోల్పోయిన వారి సన్నిహితులకు నా సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాలుపాలైన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. స్థానిక పాలనా యంత్రాంగం బాధితులకు తగిన సహాయ సహకారాలు అందిస్తోంది.

ప్రధానమంత్రి జాతీయ సహాయనిధి నుంచి చనిపోయినవారి కుటుంబసభ్యులకు 2 లక్షల రూపాయలు, గాయాలపాలైన వారికి 50,000 రూపాయల చొప్పున తక్షణ సహాయాన్ని అందజేస్తాం"అని పేర్కొన్నారు.

# విద్యార్థులతో సీఎం చంద్రబాబు చిట్ చాట్..



అమరావతి, డిసెంబర్ 6: సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలకు వెళ్లారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు విద్యార్థులతో ముచ్చటించారు.

ఉపాధ్యాయులతో ఆయన సమావేశమయ్యారు. పాఠశాల పరిస్థితులపై ఆరా తీశారు. కడప మున్సిపల్ హైస్కూల్ కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు.

## ఏపీ, తెలంగాణలో మూడు రోజులపాటు వర్షాలు..

హైదరాబాద్, డిసెంబర్ 7:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రేపు (శనివారం) వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటించింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని? డిసెంబర్ 7 వరకు ఇది అల్పపీడనంగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో రెండు, మూడు రోజుల పాటు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని? తిరుపతి, చిత్తూరు, అన్నమయ జిల్లాల్లోనూ పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇది పశ్చిమ–వాయువ్య దిశగా పయనించి నైరుతి బంగాళాఖాతం దాటి డిసెంబర్ 12 నాటికి తమిళనాడు–శ్రీలంక తీరానికి చేరుకుంటుందని అంచనా వేశారు. తెలంగాణలోనూ రానున్న మూడు రోజులపాటు తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు కురుస్తాయని హైదరాబాద్ వాతారవణ కేంద్రం అంచనా వేసింది. ఎలాంటి హెచ్చరికలు లేవని స్పష్టం చేసింది.







# క్రియేటివ్ గా ఆలోచించండి.. విద్యార్థులతో డిప్యూటీ సీఎం పవన్

**–స్వశక్తితో చదవండి**
**–ఉన్నత శిఖరాలకు ఎదగండి**
**–లింగ వివక్ష వద్దు**
**–మీ సమస్యల్ని పరిష్కరిస్తా**
**–కడప విద్యార్థులకు డిప్యూటీ సీఎం హామీ**

అమరావతి, డిసెంబర్ 7: ప్రతి ఒక్కరూ క్రియేటివ్ గా ఆలోచించాలని, స్వశక్తితో ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యార్థులకు ఉద్బోధ చేశారు. 'రాయలసీమ అంటే చదువుల నేల. ఒకప్పుడు రాయలసీమలో అత్యధికంగా



లైబ్రరీలు ఉండేవి. ఎంతోమంది మహానుభావులు రాయలసీమ నుంచి వచ్చారు. అలాంటి రాయలసీమకు పునర్ వైభవం రావాలి' అని అన్నారు. 2014.. –19 మధ్య ఉద్దానం సమస్యను బయటకు తీసుకొచ్చినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు రూ. 61 కోట్లతో ఉద్దానం ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. కడప ప్రాంతం నుంచి ఇద్దరు సీఎంలు అయ్యారు కనుక ఈ ప్రాంతంలో ఇక సమస్యలు తీరిపోయి ఉంటాయను కున్నానని అయితే, కడపలో ఇంత నీటి సమస్య ఉందని అనుకోలేదని పవన్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల సృజనాత్మకతను ప్రసంసించారు.

వెనుకపడిన సెక్షన్ విద్యార్థులతో మాటామంతీ పంచుకున్నారు. కడప మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ లో శనివారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలోకి ప్రవేశించగానే పదవ తరగతి విద్యార్థులు తయారు చేసిన రైల్వే రోప్ ఎలివేటర్ ప్రాజెక్ట్ ను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ.. ప్రతి ఒక్కరూ సృజనాత్మకతతో ఆలోచించాలని సూచించారు. అనంతరం తరగతి గదిలో ప్రతి విద్యార్థిని పలకరించి విద్యార్థుల ప్రావీణ్యతను అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్ లో ఉన్న డిజిటల్ బోర్డును పరిశీలించారు. ప్రధానంగా రెజ్లింగ్, ఆర్చరీ, క్రికెట్ వంటి క్రీడల్లో రాష్ట్ర స్థాయి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను అభినందించారు.

**ఆటలకు సదుపాయాల్లేవు : విద్యార్థుల నిస్పృహ**

ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తెచ్చారు. ప్రాక్టీస్ చేసుకునేందుకు సరైన క్రీడా పరికరాలు, వసతులు లేవని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా బాలికలకు సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని చెప్పారు. శిక్షణ క్యాంపులు కూడా నిర్వహించడం లేదన్నారు. దీనిపై స్పందించిన పవన్ ఎందుకలా జరుగుతోంది .., బాలురు, బాలికలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలి కదా.. అంటూ ప్రశ్నించారు. మీ సమస్యలను పరిష్కరిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అందరూ బాగా చదవాలని స్వసక్తితో ఎదిగి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

**ప్రతి విద్యార్థికి ఆత్మీయ పలకరింపు...**

అనంతరం పింగళి వెంకయ్య బ్లాక్ 8వ తరగతి డి సెక్షన్ నందు విద్యార్థులతో మాట్లాడారు. అక్కడి నుంచి మహాత్మా గాంధీ బ్లాకు ఆరవ తరగతి సి సెక్షన్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రతి బెంచ్ దగ్గరికి వెల్లి ఆప్యాయంగా విద్యార్థుల పేర్లు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కరచాలనం చేశారు. చంద్రిక అనే విద్యార్థి వేసిన పవన్ కళ్యాణ్ పెన్సిల్ ఆర్ట్ ను ఆయనకు అందజేయగా, దానిపై సంతకం చేసి విద్యార్థికి ఇచ్చారు.

అయితే విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సైతం పవన్ ను చూసిన ఉత్సాహంతో ఆయన ఆటోగ్రాఫ్ తీసుకునేందుకు ఎగబడారు. అదేవిధంగా తరగతి గది బయట నుంచి జై పవన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు, కేకలు వినిపించడంతో ఆయన తరగతి గదిలో కూర్చోలేక బయటకు వెళ్లారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రులు వేసిన రంగోలి ముగ్గులను ఆయన పరిశీలించి వారితో సెల్ఫీలు దిగారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్ బోర్డు నందు సంతకం చేశారు.

**ఉద్యోగ భద్రత కల్పించండి.. డిప్యూటీ సీఎంకు వినతి..**

20 ఏళ్లుగా పాఠశాలల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్, మండల్ ఇన్ఫర్మేషన్ సిస్టం కోఆర్డినేటర్ లుగా పనిచేస్తున్నామని మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు సీఎం పవన్ కు వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఆయన పవన్ పరిశీలిస్తామని, తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖ రూపొందించిన డ్రగ్స్ రహిత సమాజం కోసం అనే వాల్ పోస్టర్లను పవన్ ఆవిష్కరించారు.

మెగా పేరెంట్స్ .. టీచర్స్ మీట్ లో పాల్గొనేందుకు కడపకు వచ్చిన డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం లభించింది. శనివారం ఉదయం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి బయలుదేరిన ఆయన ఉదయం 11.00 గంటలకు కడప విమానాశ్రయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.

# రుణమాఫీ పేరుతో కనికట్టు- కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 7: డబ్బులు వచ్చే వ్యవసాయం చేయాలే తప్ప.. అడుక్కుతినే బతుకు వద్దని రైతులను ఉద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి, రైతును రహదారులపైకి లాగిన మీరా రైతుల గురించి మాట్లాడేదని మండిపడ్డారు. రైతుభరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో కనికట్టు చేసిన మీరా రైతుల గురించి మాట్లాడేదంటూ ధ్వజమెత్తారు. రైతులు ఎప్పుడూ ఆశపడతారు తప్ప అడుక్కోరని అన్నారు. వారికి సమయం రాకపోదని, మీకు తగిన గుణపాఠం చెప్పకపోరని ఎక్స్ వేదికగా శనివారం విమర్శించారు.

'రైతే రాజు నినాదం కాదు కేసీఆర్ ప్రభుత్వ విధానం. అడగకుండానే రైతుబంధు.. అడగకుండానే రైతుబీమా.. అడగకుండానే సాగునీళు .. అడగకుండానే ఉచితంగా 24 గంటల కరంటు.. అడగకుండానే 100 శాతం పంటల కొనుగోళ్లు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనతో వ్యవసాయ రంగం వెన్నువిరిగి, బతుకుదెరువు కోసం వలసబాట పట్టిన అన్నదాతలలో ఆత్మవిశ్వాసం నింపి వ్యవసాయం దండగ కాదు పండగ అని చాటిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. కరోనా విపత్తులోనూ కర్షకులకు బాసటగా నిలిచిన చరిత్ర కేసీఆర్ గారిది. ప్రతి ఊరికీ వెళ్లి పంటలు కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ గారిది.రైతుబంధును రాజకీయం చేసి, రైతుభరోసా అంటూ భ్రమలు కల్పించి, రైతుభీమాను మాయం చేసి, 24గంటల ఉచిత విద్యుత్తును ప్రశ్నార్థకం చేసి.. పంటల కొనుగోళ్లకు పాతరవేసి సాగునీళ్లను సాగనంపి.. అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి రైతును రహదారుల పైకి లాగిన మీరా.. రైతుల గురించి మాట్లాడేది! రైతుభరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో కనికట్టు చేసిన మీరా.. రైతుల గురించి మాట్లాడేది!

ఇల్లిల్లూ తిరిగి అబద్ధపు హామీలు ఇచ్చి నాడు ఓట్లు అడుక్కున్న చరిత్ర మీది. అధికారం దక్కాక ఇల్లిల్లూ తిరిగి ఎమ్మెల్యేలను అడుక్కుని, కొనుక్కున్న చరిత్ర మీది. రైతులు ఎప్పుడూ.. ఆశపడతారు తప్ప అడుక్కోరు. సమయం రాక పోదు, మీకు గుణపాఠం చెప్పక పోరు. జాగో తెలంగాణ జాగో' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా కేసీఆర్‌కు ఆహ్వానం



హైదరాబాద్, డిసెంబర్ 7:రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన జరిగే.. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హజరు కావాల్సిందిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ బృందానికి మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వంశిధర్ రావు తదితరులు సాదర స్వాగతం పలికారు. తన నివాసానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లంచ్ ఆతిథ్యమిచ్చి కేసీఆర్ గౌరవించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన ఉద్యమ జ్ఞాపకాలను ఇరువురు నేతలు నెమరు వేసుకున్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారుడు హర్కర వేణుగోపాల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్రావు తదితరులున్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యం

**మొదటి ఫేజులో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు**
**రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇండ్లు మంజూరి వర్చువల్ గా ప్రారంభించిన దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**
**పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**
**క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్, డిసెంబర్ 6: మొబైల్ యాప్ సర్వే విధానంపై అవగాహన సమావేశం నారాయణఖేడ్ నియోజకవర్గం లోని శంకరంపేట ఏ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై శనివారం అన్ని మండలాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన కలెక్టర్, ఇదివరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో చోటుచేసుకున్న పరిణామాల గురించి ఈ సందర్భంగా ఉటంకించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, తహసిల్దార్ గ్రేసీబాయి, ఎంఈఓ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా దిల్ రాజు



హైదరాబాద్ డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): టాలీవుడ్ నిర్మాత దిల్ రాజుకు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవి ఇచ్చింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (టిఎఫ్ డిసి) ఛైర్మన్ గా ఆయన్ని నియమించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవిలో దిల్ రాజు రెండు ఏళ్లు ఉండనున్నారు.దిల్ రాజు అసలు పేరు వెంకట రమణా రెడ్డి. 1990లో ' పెళ్లి పందిరి' సినిమాతో పంపిణీదారుడిగా అరంగేట్రం చేశారు. ఇప్పుడు చిత్ర పరిశ్రమలో బడా నిర్మాతగా కొనసాగుతున్నారు. 2003లో నిర్మాతగా 'దిల్' సినిమా తీశారు. ఆ చిత్రం విజయం సాధించడంతో తన పేరును 'దిల్ రాజు'గా చెలామణి చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన 'గేమ్ ఛేంజర్' అనే సినిమా నిర్మిస్తున్నారు. అది జనవరి 10 న విడుదల కానున్నది. ఇక విక్టరీ వెంకటేశ్ తో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా కూడా తీస్తున్నారు. ఆ సినిమా జనవరి 14న విడుదల కానున్నది. 'తమ్ముడు' అనే మరో సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# ప్రార్థనా స్థలాల చట్టం పై 12న ప్రత్యేక బెంచ్ విచారణ

న్యూఢిల్లీ డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ప్రార్థనా స్థలాల చట్టం 1991ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను డిసెంబర్ 12న సుప్రీం కోర్టు ప్రత్యేక బెంచ్ విచారించనుంది. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనంలో న్యాయమూర్తులు సంజయ్ కుమార్, జస్టిస్ కెవి. విశ్వనాథన్ సభ్యులుగా ఉంటారు.ఆగష్టు 15, 1947 నాటి ప్రార్థనా స్థలం యొక్క స్వభావాన్ని కొనసాగించాలని, ఈ తేదీ ముందు ఏ సమయంలోనైనా ఏదైనా మతపరమైన ఆస్తుల ఆక్రమణకు గురైన ఏదైనా వివాదానికి సంబంధించి ఏ న్యాయస్థానంలో దావా లేదా విచారణ జరగదని చట్టం ప్రకటించింది.ఈ పిటిషన్‌లపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసి, మార్చి 12, 2021న కేంద్రం అభిప్రాయాలను కోరింది. ప్రతిస్పందించడానికి మరింత సమయం కావాలని కేంద్రం చేసిన అభ్యర్థనల నేపథ్యంలో విచారణ పలుమార్లు వాయిదా పడింది. అయితే, పలుమార్లు వాయిదాలు వేసినప్పటికీ ప్రభుత్వం ఇప్పటికీ సమాధానం ఇవ్వలేదు.

# ధ్వజావరోహణంతో ముగిసిన తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

తిరుపతి డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు జరిగిన అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు శుక్రవారం రాత్రి ధ్వజావరోహణంతో ముగిశాయి. రాత్రి 9 గంటలకు ధ్వజావరోహణ ఘట్టం నిర్వహించారు. గజ పటాన్ని అవనతం చేసి ధ్వజారోహణం నాడు ఆహ్వానించిన సకల దేవతలను సాగనంపారు. బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకునే వారు సమస్త పాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారని ఐతిహ్యం, విషమృత్యు నాశనం, రాజ్యపదవులవంటి సకల శ్రేయస్సులు పొందుతారని విశ్వాసం ఉంది. ఈ కార్యక్రమంలో జెఇఒ వీరబ్రహ్మం, డిప్యూటి ఇఒ గోవింద రాజన్, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పెద్దమునగాలలో సీఎంకప్ ఆటలపోటీలు ప్రారంభం

**– కాంగ్రెస్ నేత,మాజీ గ్రామసర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్**



ఖమ్మం, డిసెంబర్ 7:(నేటినిజం ప్రతినిధి ):కొణిజర్ల మండలం పెద్దమునగాల గ్రామంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ ఆటల పోటీల సందర్భంగా పెద్దమునగాల గ్రామంలో సిఎం కప్ ఆటల పోటీలు ప్రారంభోత్సవం జరిగింది.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధీర్, సిపిఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్, మాజీ గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్, ఎస్ఎంసి మాజీ చైర్మన్ పరికపల్లి అంజయ్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, పిఈటి రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ గోపయ్య, గ్రామ పెద్దలు గన్నారపు వెంకయ్య, పసుపులేటి వెంకటేశ్వర్లు, బైరం బాలరాజ్, భూమా శీను, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ పారిశుధ్య కార్మికులు, గ్రామ ఆశా వర్కర్లు పాల్గొని గ్రామంలో సీఎం కప్ ఆటల పోటీలలో భాగంగా గ్రామంలో కబడ్డీ, వాలీబాల్, కోకో, అథ్లెటిక్స్, మొదలగు ఆటలను ప్రారంభించి గ్రామంలో నూతన ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని, శారీరిక దృఢత్వాన్ని, ఐక్యమత్యాన్ని నింపారు. గ్రామంలో ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి క్రీడా ప్రావీణ్యాన్ని పెంపుదల కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వచ్చిన అధికారులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు కోరారు.

# తెలంగాణలో మరోసారి భూకంపం

మహబూబ్‌నగర్ డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణలో మరోసారి భూకంపం వచ్చింది. నేడు మధ్యాహ్నం 12.15 నిమిషాలకు మహబూబ్‌నగర్ జిల్లా కౌకుంట్ల మండల పరిధిలోని దాసరిపల్లి కేంద్రంగా పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించినట్లు అధికారులు తెలిపారు. భూమి లోపల సుమారు 10 కిలో మీటర్ల లోతున భూకంపం వచ్చినట్లుగా అధికారులు వెల్లడించారు. రిక్టార్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్టు తెలిపారు. ఒక్కసారిగా భూప్రకంపనలతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లలో నుంచి వెంటనే బయటకు పరుగులు తీశారు. ఏం జరుగుతుందో తెలియక జనాలు ఆందోళన చెందారు.అయితే, సరిగ్గా మూడు రోజుల క్రితం డిసెంబర్ 04న రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ములుగు జిల్లా మేడారం కేంద్రంగా భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 5.3గా నమోదైంది. ములుగు జిల్లాలోని మేడారం, మారేడుపాక, బోర్లగూడెం మధ్య ఉన్న ప్రాంతాలతో పాటు హైదరాబాద్ సిటీలోనూ భూప్రకంపనలు నమోదయ్యాయి. భూమి లోపల 40 కిలో మీటర్ల లోతున భూకంపం వచ్చినట్లుగా నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ అధికారులు తెలిపారు. వరుస భూప్రకంపనలతో ప్రజలు ఎప్పుడేం జరుగుతుందోనని భయం భయంగా బతుకుతున్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సొంతం

**–అవుతుంది జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్, డిసెంబర్ 7: నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి కేజీబీవీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లను, వంట గదిలోని కూరగాయలు, ఆకుకూరలు, వంట సరుకులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, వండే పదార్థాలలో సరుకుల పరిమాణాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలని, ప్రతిరోజూ విద్యార్థులకు మెనూ ప్రకారం, సమయానుగుణంగా రుచికరమైన భోజనం అందించాలని, ఎక్కువ కాలం వరకు నిల్వ చేయకుండా, నాసిరకం లేకుండా సరిచూసుకోవాలని, వంట గది, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అలాగే బోధనా నైపుణ్యాలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వారి ప్రతిభా సామర్థ్యాలను పరీక్షించి, విద్యకు ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తోందని, తదనుగుణంగా విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని, పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని తెలిపారు. ఈ పర్యవేక్షణలో తాసిల్దార్ గ్రేసీ బాయ్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.


## ఆహ్వానము

**"బండికల్లు వెంకటేశ్వర్లు ఫౌండేషన్"**

విశాఖ సంస్కృతి మాసపత్రిక సౌజన్యంతో

**నిర్వహించిన 8వ జాతీయ స్థాయి కథల పోటీ విజేతలకు బహుమతి ప్రదాన సభ**

వేదిక :
కొరటాల సమావేశ మందిరం (CPM ఆఫీసు)
2/7 బ్రాడీపేట, గుంటూరు
తేది : ది.08-12-2024, ఆదివారం
ఉదయం 10:30 నుండి 11:00 సంగీత విభావరి, తదుపరి

**సభా కార్యక్రమము**

సభాధ్యక్షులు : శ్రీ చందు సాంబశివరావు, ప్రముఖ విద్యావేత్త, నాసాసైంటిస్ట్ (రి)
విశిష్ట అతిథి : శ్రీ దేగల ప్రభాకర్ గారు అధ్యక్షులు – APIDC
ఆత్మీయ అతిథులు : శ్రీ ఉగ్గిరాల సీతారామయ్య, ప్రముఖ తెలుగుదేశం నాయకులు
శ్రీ శిరేల సన్యాసిరావు, ఎడిటర్ : విశాఖ సంస్కృతి మాసపత్రిక
కథల విశ్లేషకులు : శ్రీ శిరంశెట్టి కాంతారావు, సీనియర్ కథా రచయిత, పాల్వంచ
ఆహ్వానించు వారు : శ్రీ బండికల్లు జమదగ్ని, GIC – A గ్రేడ్ సర్వేయర్
శ్రీ బండికల్లు శ్యామ్‌ప్రసాద్, KBSS గుంటూరు జిల్లా అధ్యక్షులు
వందన సమర్పణ : శ్రీమతి ఉగ్గిరాల రేణుక, టీచర్

**కథల పోటీ విజేతలు**

1. శ్రీమతి రోహిణి వంజారి, కోకాపేట, హైదరాబాదు
2. శ్రీమతి గంగవరపు సునీత, చిలకలూరిపేట
3. శ్రీమతి మద్దిరాల విజయ శ్రీముఖి, వీరపనేని గూడెం, కృష్ణా జిల్లా
4. శ్రీ పారుపల్లి అజయ్ కుమార్, పువ్వాడనగర్, ఖమ్మం
5. శ్రీ మొలకలపల్లి కోటేశ్వరరావు, పమిడిపాడు, బాపట్ల జిల్లా
6. శ్రీ ఆకెళ్ళ సూర్యనారాయణ మూర్తి, రామాంతపూర్, హైదరాబాదు

జీవనసాఫల్య పురస్కార గ్రహీత
**శ్రీ చందు సాంబశివరావు**
మాజీ నాసా శాస్త్రవేత్త, రాజకీయ విశ్లేషకులు

**స్ఫూర్తి పురస్కార గ్రహీతలు**

1. శ్రీమతి తాటికోల పద్మావతి, సీనియర్ కథారచయిత్రి, గుంటూరు
2. శ్రీమతి కోడే యామిని దేవి, ప్రముఖ కవయిత్రి, మర్లపాలెం, గన్నవరం మండలం
3. శ్రీ అచ్చుల సుబ్బారావు, సాహితీరంగ ప్రముఖులు, సంతగుడిపాడు
4. శ్రీ రాసంశెట్టి నరసింహారావు, సంచాలకులు, ఏ.పి.సార్వత్రిక విద్యాపీఠం
5. శ్రీ మిరియాల ప్రసాదరావు, కళలు, సేవారంగ ప్రముఖులు
6. శ్రీ డా॥ రవి, యం.యస్. ఆర్థోపెడీషియన్, విజయవాడ
7. శ్రీమతి దాసరి లక్ష్మీ దుర్గ, 16వ డివిజన్ కార్పొరేటర్
8. శ్రీమతి ఆయిశెట్టి కనకదుర్గా శ్రీనివాస్, 56వ డివిజన్ కార్పొరేటర్
9. శ్రీ నిశ్శంకరరావు రవికుమార్, గోల్డ్‌మెడలిస్ట్ – 2024 వరల్డ్ బాడీ బిల్డింగ్
10. శ్రీ డా॥ జెస్టిస్ వజ్రగిరి, ప్రముఖ చిత్రకారులు, వినుకొండ

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

## –తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్, డిసెంబర్ 7:ఫెంగల్ తుపాను ప్రభావం తగ్గక ముందే.. భారత వాతావరణ కేంద్రం షాకింగ్ ప్రకటన విడుదల చేసింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడినట్లు ప్రకటించింది. ఈ అల్పపీడనం ప్రభావంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వరుసగా మూడు రోజుల పాటు వర్షాలు పడుతాయని ఐడీఎం ప్రకటించింది. ఇప్పటికే ఫెంగల్ తుపాను ధాటికి తమిళనాడు అతలాకుతలం అయ్యింది. ఇప్పుడు మరో అల్పపీడనం అని ప్రకటించడంతో.. అక్కడి ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ఫెంగల్ ప్రభావం ఏపీ, తెలంగాణపై పెద్దగా లేకపోయినా.. తాజా అల్పపీడన ప్రభావం ఉంటుందని వాతావరణ కేంద్రం అధికారులు చెబుతున్నారు.

ఇదీ పరిస్థితి..

వాతావరణ శాఖ అధికారుల ప్రకారం.. ఆగ్నేయ బంగాళాఖాతంలో సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తుల్లో ఉపరితల ఆవర్తనం ఆవహించింది ఉంది. దీని కారణంగా దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ డిసెంబర్ 12వ తేదీ నాటికి వాయుగుండగా బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో.. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, యానాం భారీ ఈదురు గాలులు వీస్తాయి. అలాగే.. దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఆకాశం నల్లటి మేఘాలతో నిండిపోయింది. ఆయా చోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. శనివారం నాడు పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఇదిలాఉంటే.. రానున్న రెండు రోజుల్లో అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ, పల్నాడు, ఎన్టీఆర్, ప్రకాశం, పశ్చిమ గోదావరి, నెల్లూరు, చిత్తూరు, జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**తెలంగాణలోనూ భారీ వర్షాలు..**

అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ఇప్పటికే ఆయా జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉంది. వాతావరణం చాలా చల్లగా ఉంది. హైదరాబాద్‌లో పలు చోట్ల చిరు జల్లులు కురిశాయి. రానున్న రెండు రోజుల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు చెప్పారు.

**భారీగా పెరిగిన చలి తీవ్రత..**

తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత భారీగా పెరిగింది. వాతావరణం చల్లగా మారింది. ఆకాశం మేఘాలతో నిండిపోయింది. దక్షిణ, నైరుతి దిశగా వీస్తున్న గాలుల కారణంగా ఉష్ణోగ్రతలు మరింత కనిష్టానికి పడిపోతున్నాయి. తెలంగాణలో నిర్మల్, ఆదిలాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, హైదరాబాద్, వికారాబాద్ సహా మరికొన్ని జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది. ఏపీలోనూ ఇదే పరిస్థితి ఉంది. పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం ప్రాంతాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది.

# అధికారం మాత్రమే పోయింది..

## – బీఆర్ఎస్‌పై ప్రజల్లో అభిమానం ఏ మాత్రం తగ్గలేదు : కేటీఆర్

హైదరాబాద్ డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : ఈ ఏడాది పాలనలోనే తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మనసు విరిగిందని, మళ్లీ అధికారం కేసీఆర్‌కే దక్కుతుందని ఓ సర్వే ప్రతినిధి చెప్పినట్లు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి



బాలకిషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఇవాళ నా వద్దకు ఓ సర్వే ప్రతినిధి వచ్చి.. ఈ ఏడాది పాలన గురించి విశ్లేషణాత్మకంగా చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తే ఎలా ఉంటుందో చెప్పారు. ఆయన చెప్పిన మాట ఏంటంటే.. సహజంగా ఏ ప్రభుత్వం మీద అయినా మూడు, నాలుగేండ్ల తర్వాత కోపం వస్తది.. తెలంగాణ ప్రజలకు ఓపిక పట్టే గుణం ఉంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఏడాదిలోనే మనసు విరిగింది. కేసీఆర్ నాయకత్వంలో పోరాటాలు చేస్తున్నారో దీన్ని తప్పకుండా కొనసాగించండి.. అధికారం కేసీఆర్‌కు దక్కుతుందని చెప్పారని కేటీఆర్ తెలిపారు. గాంధీ భవన్ బోసిపోతోంది.. తెలంగాణ భవన్ నిత్యం కళకళలాడుతోంది. లగచర్ల గిరిజన ఆడబిడ్డలు అందరూ వచ్చి తమ కుటుంబ సభ్యులను జైలు నుంచి విడిపించాలని కోరారు. వారి విడుదల కోసం లీగల్ సెల్ బృందం కష్టపడి న్యాయ పోరాటం చేస్తున్నారు. గిరిజన రైతులను బయటకు తీసుకొస్తామని ధైర్యం చెప్పాను. ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు కూడా ఫిర్యాదులు చేశాం. ఇక మా బకాయిలు ఇప్పించాలని మాజీ సర్పంచ్‌లు అడిగారు.

ఆశా వర్కర్లు మా గురించి అసెంబ్లీలో మాట్లాడాలని కోరుతున్నారు. ఈ ఒక్కరోజే అందరూ తెలంగాణ భవన్‌కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారని కేటీఆర్ తెలిపారు. సూటిగా, సుత్తి లేకుండా సామాన్యుడికి అర్థమయ్యే విధంగా నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్‌లో స్పష్టంగా చెప్పారు. గుండెకు తట్టే విధంగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు రగిలిపోతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను లేవనెత్తుతాం. ప్రజల తరపున ప్రభుత్వంపై తప్పకుండా పోరాటం చేస్తాం. మనకు అధికారం మాత్రమే పోయింది.. పోరాట యావ, చేవ పోలేదు. ప్రజల్లో అభిమానం ఏ మాత్రం తగ్గలేదు.. పెరిగింది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# చెరువులోకి దూసుకెళ్లిన కారు.. ఐదుగురు యువకులు జలసమాధి

భువనగిరి డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున పోచంపల్లి మండలంలోని జలాల్‌పూర్ చెరువులోకి ఓ కారు దూసుకెళ్లింది. దీంతో ఐదుగురు యువకులు జలసమాధి అయ్యారు. మరొకరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికి తీశారు. మృతులను వంశీగౌడ్, దినేశ్, హర్ష, బాలు, వినయ్‌గౌడ్‌గా గుర్తించారు. వారంతా 22 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్కులేనని వెల్లడించారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు ఉన్నారని తెలిపారు. మణికంఠ అనే యువకుడు క్షేమంగా ఉన్నాడని పేర్కొన్నారు. వారంతా హైదరాబాద్ హయత్‌నగర్ ఆర్టీసీ కాలనీకి చెందినవారని తెలిపారు. ఎల్బీనగర్ నుంచి పోచంపల్లి వెళ్తుండగా జలాల్‌పూర్ వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద అదుపుతప్పిన కారు చెరువులోకి దూసుకెళ్లిందన్నారు. మృతదేహాలను భువనగిరి దవాఖానకు తరలించారు. వంశి డ్రైవింగ్ చేస్తున్నాడని, ఉదయం 4.30 గంటలకు ప్రమాదం జరిగిందని మణికంఠ వెల్లడించారు. ప్రమాద సమయంలో కారు వేగంగా ఉందని, కారు రెండు పల్టీలు కొట్టి చెరువులో పడిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రోగులను పరీక్షించిన ఎమ్మెల్యే వివేక్

ఆదిలాబాద్, డిసెంబర్ 7:మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి రోగులను పరీక్షించారు. చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలో ఈ రోజు లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వివేక్ కార్యక్రమాన్ని ప్రారంభించి రోగులను పరీక్షించారు.

# గంజాయి, డ్రగ్స్‌పై ఫోకస్ పెట్టాలి..

## – పోలీసులకు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

ఖమ్మం డిసెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడకుండా పోలీస్‌లు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఖమ్మం నగరంలో మామిళ్ళగూడెం, సారథి నగర్ కాలనీలను అనుసంధానం చేసే రైల్వే అండర్ మినీ బ్రిడ్జిని ఇవాళ(శనివారం) మంత్రి తుమ్మల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ....ఖమ్మం నగరంలో ట్రాఫిక్ కష్టాలు లేకుండా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్నపుడు అండర్ బ్రిడ్జిని తాను శాంక్షన్ చేశానని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నపుడు శంకుస్థాపన చేశానని గుర్తుచేశారు. ప్రజా పాలన ఏడాదిలో అర్.యుబీ ప్రారంభోత్సవం చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నగరంలో విశాలమైన రహదారులు, పార్క్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. 500 ఎకరాలు ఉన్న వెలుగుమట్ల పార్క్‌ను ఖమ్మం నగరానికి పర్యాటక ప్రదేశంగా ల్యాండ్ మార్క్‌గా అభివృద్ధి చేశానని తెలిపారు. ఖమ్మం చరిత్ర తెలిపేలా ఖిల్లాపై రోప్‌వే ఏర్పాటుతో పర్యాటక అభివృద్ధి చెందుతుందని అన్నారు. పెరుగుతున్న అర్బన్ పాపులేషన్‌కు తగ్గట్టుగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. ఖమ్మం నగరం పరిశుభ్రంగా విశాలమైన రహదారులు పచ్చదనంతో ఇతర నగరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. నాలాలు పూడ్చి అక్రమ కట్టడాలు నిర్మించడం వల్లే మున్నేరుకు వరద ముంపు గండం వచ్చిందని చెప్పారు. అడవులను కొట్టడం వల్లే కోతులు జనావాసాల్లోకి వస్తున్నాయని తెలిపారు. ఖమ్మం విప్లవాల పురిటిగడ్డ అన్నారు. స్వాతంత్ర సంగ్రామంలో నైజాం రజాకార్లను తరిమి కొట్టిన జిల్లా ఖమ్మం జిల్లా అని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తనకు మంత్రిగా అవకాశం ఇచ్చిన ఖమ్మం ప్రజలకు తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

# యాదవుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి చిత్తారు శ్రీహరి యాదవ్

## – చిత్తారు శ్రీహరి యాదవ్ 13వ వర్ధంతి కార్యక్రమంలో మేకల మల్లిబాబు యాదవ్,చిలకల వెంకట నరసయ్య



ఖమ్మం, డిసెంబర్ 7:(నేటినిజం ప్రతినిధి):చిత్తారు శ్రీహరి యాదవ్ సేవలు మరువలేనివని, వారు లేని లోటు ఇప్పటికీ అలాగే మిగిలి ఉందని, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని, వారు చేసిన సేవలకు గుర్తింపుగా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్మించిన ఖమ్మంలో ఉన్న గోకుల కృష్ణ సేవా సమితి భవనానికి చిత్తారు శ్రీహరి యాదవ్ స్మారక భవనంగా నామకరణం చేయాలని, గతంలో కొంతమంది వ్యక్తులు అడ్డుకోవడం వలన నామకరణం చేయలేకపోయామని, నామకరణం చేయాల్సిన అవసరం ఉందని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అధ్యక్షతన ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులు దివంగత కీర్తిశేషులు చిత్తారు శ్రీహరి యాదవ్ 13వ వర్ధంతి కార్యక్రమం వైరా మండలం అష్టగుర్తి గ్రామంలో ఘనంగా జరిగింది. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, తదితర యాదవ ప్రముఖులు చిత్తారు శ్రీహరి యాదవ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన గొప్ప మహానాయకుడు, వారి ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందని, యాదవులంతా ఏకమైతే మనకు రాని పదవి అంటూ ఉండదని, మన యాదవుల కోసం ఏదో ఒకటి చేయాలని ప్రతిసారి, ప్రతి సందర్భంలో శ్రీహరి అనేవాడని వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెల్లబోయిన రమణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, లింగరాజు యాదవ్, రాచబంటి వంశీ, దుద్దుకూరి చంద్రరావు, చిత్తారు నాగరాజు, వాకదాని కోటేశ్వరరావు, చిత్తారు పుల్లయ్య యాదవ్, చెప్యారు మల్లేశం, బొమ్మ వెంకటేశ్వర్లు, చిత్తారు కృష్ణయ్య, చిత్తారు నాగేశ్వరరావు, గుమ్మ కృష్ణమోహన్, వీరభద్రం, కన్నెబోయిన రవి యాదవ్, మేడిదల మల్లేశం, మొరిమేకల కోటయ్య, నన్నెబోయిన పద్మ, బండారు ప్రభాకర్, చిత్తారు గోవిందు, చిర్ర సూర్య నారాయణ, కంచర్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం

ఆధ్వర్యంలో

సోమేపల్లి సాహితీ సౌరభం



15 డిసెంబర్ 2024, ఆదివారం

కాటన్ అసోసియేషన్ హాల్, లక్ష్మీపురం, గుంటూరు.

రమ్యభారతి

ఉదయం 9.30 గంటలకు

సోమేపల్లి వెంకటసుబ్బయ్య స్మారక సంచిక ఆవిష్కరణ

అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ జాతీయ అధ్యక్షులు, అరసం

ముఖ్య అతిథి, ఆవిష్కర్త డా. పాపినేని శివశంకర్ కేంద్ర సాహిత్య అకాడెమి అవార్డు గ్రహీత

ఆత్మీయ అతిథులు ఐ. రమేష్ బాబు వైద్యులు

షేక్ ఇస్మాయిల్ డిప్యూటీ కలెక్టర్ (రి.)

మానుకొండ ఉపేంద్ర రావు అడ్వకేట్

తోటకూర వేంకటనారాయణ రచయిత

ఉదయం 11 గంటలకు

సోమేపల్లి సాహిత్య సదస్సు

అధ్యక్షులు వెలువోలు నాగరాజ్యలక్ష్మి కవి, రచయిత్రి

వచన కవిత్వం డా. సుంకర గోపాల్ కవి, విమర్శకులు

నానీలు కె.జె.రమేష్ కవి, రచయిత

ఉదయం 12.15 గంటలకు

నానా రచన 'నా.. నానీలు' ఆవిష్కరణ

అధ్యక్షులు షేక్ కాసింబి కవి, రచయిత్రి

ఆవిష్కర్త డా. సి. భవానిదేవి అధ్యక్షులు, ఆం.ప్ర. రచయితల సంఘం

స్వీకర్త సోమేపల్లి విజయలక్ష్మి

సమీక్ష రాచమళ్ళ ఉపేందర్ కవి, రచయిత

స్పందన నానా కవి

మధ్యాహ్నం 1.15 గంటలకు భోజన విరామం

మధ్యాహ్నం 2.30 గంటల నుండి



రమ్యభారతి ఆధ్వర్యంలో

చిన్న కథలకు

15వ సోమేపల్లి సాహితీ పురస్కారాలు

అధ్యక్షులు

పొన్నూరు వెంకటశ్రీనివాసులు

అధ్యక్షులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం

ముఖ్య అతిథి

కాట్రగడ్డ దయానంద్

ప్రముఖ రచయిత

న్యాయ నిర్ణేత: విహారి గారు

సభలో 'ప్రాతఃస్మరణీయులు' పుస్తకావిష్కరణ వుంటుంది

ఆహ్వాన కమిటీ

చలపాక ప్రకాష్ • ఎస్.ఎం. సుభాని • బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి

నానా • శర్మ సి.హెచ్ • కోపూరి పుష్పాదేవి • శ్రీ వశిష్ఠ


# కృష్ణమ్మ ఒడ్డున గానామృతం..

## –త్యాగరాజ పంచరత్న కీర్తనలతో అలరించిన కళాకారులు..
## –మంత్రముగ్ధులైన ప్రేక్షకులు, అభినందించిన ప్రముఖులు..
## –వైభవంగా కొనసాగుతున్న కృష్ణవేణి సంగీత నీరాజనం..




అమరావతి, డిసెంబర్ 7: కృష్ణమ్మ ఒడ్డున పలువురు కళాకారులు కనకదుర్గమ్మకు గానామృతంతో నీరాజనాలు పట్టారు. త్యాగరాజ పంచరత్న కీర్తనలతో కళాకారులు అలరించారు. కృష్ణవేణి సంగీత నీరాజన పండుగ రెండవ రోజు దేవికృతులతో అత్యంత ఆనంద, ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగింది. విజయవాడలోని కృష్ణానది ఒడ్డున ఉన్న పవిత్ర దుర్గాఘాట్‌లో శనివారం 25మందికి పైగా విజయవాడ కళాకారుల త్యాగరాజ పంచరత్నకీర్తనల ఆలాపనతో కర్ణాటక సంగీత గానామృతం ప్రవహించింది.

కృష్ణవేణి సంగీత నీరాజనం ఉత్సవంలో ఈ కార్యక్రమం, ప్రముఖ సంత కవి త్యాగరాజ స్వామి రాసిన శాశ్వత కృతులకు నివాళిగా, ఆంధ్రప్రదేశ్ సంగీత సంపదను ప్రతిబింబిస్తూ ముగ్ధులను చేసింది. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కేఎస్ రామారావు హాజరై, ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాముఖ్యతను మరింత పెంచారు. దుర్గాఘాట్ సేదతీరిన వాతావరణం ఈ గాన సమర్పణ ప్రేక్షకులకు సంగీత కళాకారులందరి హృదయాలను హత్తుకుంది కృష్ణవేణి సంగీత నీరాజనం ఉత్సవం భారతదేశం యొక్క వైవిధ్యమైన సాంస్కృతిక వారసత్వానికి ఒక ఘనోత్సవం, సంప్రదాయ కళల అభివృద్ధికి టూరిజం మంత్రిత్వ శాఖ అంకితభావాన్ని ప్రతిఫలిస్తోంది.

# ఆశ్రమ పాఠశాలలో ర్యాగింగ్.. విద్యార్థి ఆత్మహత్యాయత్నం..

మహబూబాబాద్, డిసెంబర్ 7: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో ఓ విద్యార్థిని ర్యాగింగ్ చేయడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆరో తరగతి విద్యార్థి ఈశం రుత్విక్ ను పదవ తరగతి విద్యార్థులు ర్యాగింగ్ చేయడంతో ఆ వేధింపులను తట్టుకోలేక ఎలర్జీ మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ సంఘటన గూడూరు మండలంలో చోటుచేసుకుంది.

ఈ విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు హుటాహుటిన మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఆరో తరగతి విద్యార్థిని పదవ తరగతి విద్యార్థులు ఇద్దరూ ర్యాగింగ్ చేయడంతో పలుమార్లు ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని విద్యార్థి రోదిస్తూ తెలిపారు. ఈ సంఘటనపై ఇంకా పూర్తిస్థాయిలో వివరాలు తెలియాల్సి ఉంది.

# మొక్కలు నాటిన సంతోష్ కుమార్



హైదరాబాద్, డిసెంబర్ 7:తన పుట్టిన రోజు సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు, బీఆర్ ఎస్ నేత జోగినిపల్లి సంతోష్ కుమార్ మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరో ఏడాది, పచ్చని భవిష్యత్తు వైపు మరో అడుగు అన్నారు.

తన పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రియమైన స్నేహితులు, ఉత్సాహభరితమైన పాఠశాల పిల్లలు.. ప్రతి ఒక్కరి నుండి ఇటువంటి సజీవ భాగస్వామ్యాన్ని చూడటం హృదయపూర్వకంగా ఉందన్నారు. ఈ రోజు తనతో ఒక మార్పు తీసుకురావడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కలిసి ప్రకృతిని పెంపొందించడం కొనసాగిద్దామన్నారు.

# ట్రంప్ విజయంలో బారన్ మాస్టర్ స్ట్రాటజీ ఫలించింది : మెలానియా ట్రంప్

న్యూఢిల్లీ, డిసెంబర్ 7: ఇటీవలే జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.

వచ్చే ఏడాది జనవరి 20న యూఎస్ అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టబోతున్నారు. అయితే, ట్రంప్ గెలుపులో తన కుమారుడు బారన్ ట్రంప్ తాజాగా తెలిపారు. ఈ మేరకు ఓ వార్తా ఛానెల్‌కు మెలానియా ఇంటర్వ్యూ ఇచ్చారు.

అధ్యక్ష ఎన్నికల్లో బారన్ మాస్టర్ స్ట్రాటజీ ఫలించినట్లు చెప్పారు. ఎన్నికల్లో యువతను ఆకర్షించేందుకు బారన్ ఎంతగానో తోడ్పడినట్లు చెప్పుకొచ్చారు.

ప్రస్తుత కాలంలో యవత టీవీ వంటి సంప్రదాయ మీడియా ప్లాట్‌ఫామ్స్‌కు దూరంగా ఉంటున్నారన్నారు.

ఫోన్లు, పాడ్‌కాస్ట్‌లకే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని మెలానియా తెలిపారు. ఈ మార్పును బారన్ బాగా అర్థం చేసుకున్నాడని వివరించారు. ఈ ఎన్నికల్లో బారన్ సలహాలు, వ్యూహాలు ఫలించాయని సంతోషం వ్యక్తం చేశారు.

